సాహితీస్రవంతి

కథానిక

ఎవరికి భయం? - ★★

శ్రీ బొల్లిముంత నాగేశ్వరరావు

సూర్యోదయ మయ్యి రెండువారల పొద్దెక్కింది ఏటవాలుగా పడే సూర్యకిరణాలు 'సాగులు' వెంట్నే-మెదని కాల్చివేస్తున్నాయి. అయినా నాగులు కేమంత బాధగా లేదు.

పదేళ్ళ వయసు నాగులుది! పాటలు పాడుతుంది, ఆటలు ఆడుతుంది. పదమటి కాల్వ ఈదరిగుండి ఆదరికి రెండుమూడుపర్యాయాలు తీరిక లేకుండా ఈత వేస్తుంది. బక్క పలువని గేదె - దాని ఎతిమిబ మయిన దున్నపోతు మూడ - అడుగుపోయిన పేడతట్ట - వీటితో నడుస్తూ మూడుకు ఏవేవో పాటలు పాడుకుంటూ పోతుంది.

నాగులంటే గొర్లకాడ పిల్లలందరికీ ఒక విధమైన అభిమానం! తలే భలే కథలు చెప్తుంది!

అది చెప్పే కథలలో రాక్షసు లు దేవాసు, ఆ రాక్షసునికి దయ ఉండేదికాదు!

ఒకసారి ఒక గమ్మత్తయిన కథ చెప్పింది పిల్లలకి—

ఒక రాక్షసుడు పెద్దయిల్లు కట్టుకున్నాడు. అందులోకి ఎవరినీ రానిచ్చేవాడు కాడు! ఎవరయినా బాటపాడులు ఒకరాత్రికి తలదాచుకోవటానికి అడిగితే కసురుకొట్టేవాడు. ఆ రాక్షసుడు మనుసుల్ని తినేవాడు కాడు! కాని మనుషులంటే అతనికి వరమ నవహ్యం!

అయితే ఒకసారి ఏమి జరిగిందంటే...

ఒక ముసలమ్మ వచ్చింది! సూర్యుడు అస్తమించాడు మబ్బుపట్టి గాలికొట్టి ఉరుము ఉరిమింది. వర్షపు చినుకులు చల్లగా ప్రారంభమయ్యాయి.

ఆ ముసలమ్మకు రాక్షసుని యిల్లు కన్పించింది! ప్రయాసపడి ఆగాలి వానలో రాక్షసుని ఇంటిముందుకు చేరింది.

"ఎవరు నాయనా యింట్లో...? కాస్త తలుపుతీస్తా!" అంది! జవాబు రా లే దు. మరలా అదే కేకవేసింది.

ఆ మాట విన్న రాక్షసునికి చిరాకువేసింది.

"తలుపూలేదు - గిలుపూలేదు. ముం దు అరవకుండా ఇక్కడినుండి పో, లేకుంటే తంతేస్తాను!" అంటూ బిగ్గరగా అరిచాడు వాడు.

పాపం దాష్టికపోయే ముసలమ్మ వెనుతిరిగి బోబోలుంటే ఆ తడిసిన రాతి నేలమీద కాలు జారింది. అలాగే పడిపోయింది. తలకు పెద్ద గాయం తగిలింది. వర్షం విపరీతంగా జడిపిం. ముసలమ్మ లేవలేదు.

వాన పూర్తిగా వెలసిన తర్వాత ఆ రాక్షసుడు తెల్ల వారగానే తలుపు తెరిచాడు. ముసలమ్మ ఆకారం చూసి అంతలావు గుండెలు వాడు ఒక్కసారి భయపడ్డాడు. ముసలమ్మ వంటినిండా చీమలు ప్రాకుతున్నాయి. పళ్ళు ఇకిలిస్తున్నట్టు భయంకరంగా పడిపో యి వుంది

కూలిచాళ్ళచేత ఆ ముసలమ్మను రాక్షసుడు దూరంగా పాతేయించాడు! ఎందుకో రాక్షసుని గుండెలో గుబులుగా ఉంది!

మరుదినం రాత్రి మరలా వాన ప్రారంభమైంది.రాక్షసునికి క్రితం రాత్రివిషయం జ్ఞప్తికి వచ్చింది. ఒక్కసారి వళ్ళు ఝల్లుమంది.

రాక్షసునికి కునుకు ఎట్లుకోరుంది!బయట-

"ఎవరు నాయనా యింట్లో! కాస్త తలుపు తీస్తా!" అన్న కేక వినిపించింది! త్రుళ్ళిపడి మంచంమీదనుండి గబాలున లేచాడు. ఈసారి అతనికి దయవేసింది!

అందుకే తలుపు తెరిచాడు.

కానీ బయట ఎవ్వరూ లేదు!

రాక్షసుడు మరలా పండుకొని ముసుగు గట్టిగా తన్నిపట్టాడు, ఈసారి అదే కేక పెద్దగా బయటవినపడింది. ఇలువెల్లా ముదుపు టలు పట్టాయి వాడికి. ఒక్కసారి వణికి పోయాడు. 'రాత్రి ముసలమ్మ కాదుగదా'అను కొన్నాడు. మెల్లగా వెళ్ళి గది తలుపు తెరిచాడు. చలిగాలి 'బుసు' మంటూ వీచింది. ఎవరూ లేదు. మెరుపు మెరిసింది. దూరంగా పగం పరిగిన ఏదో చెట్టు అద్దం ముసలమ్మ మాదిరిగానే పళ్ళు ఇకిలిస్తున్నట్లు కన్పించి భయపెట్టింది. రాక్షసుని గుండె గతిలో ముంది.

వెంటనే తలుపు మూసుకున్నాడు!

కిటికీ రెక్క 'రపీ'మని శబ్దం చేసింది. ఆ వచ్చిన గాలికి దీపం ఆరిపో యిం ది. గదంతా చీకటి! రాక్షసునికి మైకంక్రమ్మింది. బయట మరలా అదేకేక! ఏదో పెద్ద శబ్దం! రాక్షసుడు తెవ్వున కేకవేసి క్రింద పడ్డాడు అంతే...మరలా లేవలేదు.

తెల్లవారగానే రాక్షసుని యింటిమీద తాడి చెట్టు విరిగిపడి ఉంది. కాస్సేపటికి జనమంతా రాక్షసుడు చచ్చిపోయాడని అనుకున్నారు

పై కథ విన్న పిల్లలు బయపుగా అట్టూర్చారు!

'ముసలమ్మ దెయ్యమయి దంటే నాగా?" మళ్ళీ వాడు కోటిగాడు.

"ఆ...మరేగా...కిటికీ తలుపు తెరుచుకొని ఒక్కసారి వచ్చింది" అంది నాగులు.

"అయితే తలుపు తెరిచినప్పుడు ఎందుకు రాలేదూ!" అంకడు అడిగాడు.

"రాదుగుడ్డి ఏ డి పిం చుకు తినాలిగా అంటుకు!' సమాధానం యి చ్చిం ది.

"అయితే మరి మొన్న మన రాజయ్యగారి ఇంటిదగర చచ్చినాడు దెయ్యమయ్యాడా?" అడిగాడు కోటిగాడు.

"ఓ...అయ్యే ఉంటాడు" అంది నాగులు.

"అయ్యి ఎవరి-టికెల్తాడు?" కోటిగాడి తమ్ముడు భయం భయంగా అడిగాడు.

"ఇంకా ఎక్కడి కెల్తాడు, రాజయ్యగారి ఇంటికే..." అందినాగులు.

అంతలావుమాట రాజయ్యగారిని ఆవూరిలో ఒక్కరూ అనలేదు యి తవరకూ—

ఒక పండు ముసలి! శ్రమించిన కండరాలు కృశించాయి! రెక్కల్లో నత్తువ ఉన్నంతవరకూ అకిను రెక్కలమీదే బ్రతికాడు. ఇంకాకాళ్ళల్లో కొద్దిగా శక్తిఉంది. ఆ ఆధారంతోనే ప్రతి ఊరూ తిరుగుతూ అడుక్కుంటూ బ్రతుకుతున్నాడు.

అతను రాజయ్యగారిగ్రామంకూడా చేరాడు. ప్రతి దినమూ నాలుగు ముద్దలు అడుక్కొని అది తిని కాసేపు నీడుత్రాగి ఒక చింతచెట్టుక్రింద పడి ఉండేవాడు. ఆ చింతచెట్టు రాజయ్యగారి యి ల్లదగ్గరే ఉంది!

రాజయ్య అంటే ఆ ఊరంతా భయపడేవి. నిమ్మకాయను నహరం లెక్కచేయని నిండైన మీసాలు! దారి విగ్రహం!

ఆ వూరికి ఆయన యిల్లే ఒక చింతగా కన్పించేది! అదిపెద్ద మేడ. తక్కినవన్నీ పూరి కొంపలు!!

దూరంగా ఉండి చూస్తే అది ఒక చిత్ర వృక్షంలాగా కనిపించేది! చుట్టూపనలాగా ఉన్న చిన్నచిన్న యి ద్దు. వేళ్ళలాగా. మధ్యలో ఎత్తుగా ఉన్న ఆ మేడ చెట్టు మొసలు లాగా కనిపిస్తుంది!

ప్రేళ్ళంటించే ఆహారాన్ని తినే అది అంత ఎత్తు పెరిగింది?

చెట్టు ప్రేళ్ళు నిరంతరం గనిలో కార్మికులు లాగా శ్రమిస్తాయి!

ఆ పూరి కొంపల్లో జనం పగలూ రేయనక శ్రమిస్తారు!

అలాంటి గ్రామం అది!

ఆ దినాల్లో వర్షపు జల్లు ప్రారంభమయ్యాయి!

అయినా ముసలి మనిషి ఆ చెట్టుక్రిందేపడి ఉండేవాడు.

పగలల్లా శ్రమి చిన జనం మూడంకి వేసి ఎవరి కొంపల్లో వారు పడుకొనేవారు. ఎవరి విషయం ఎవరికి పట్టదా సమయంలో - కనీసం పట్టించుకొనే శక్తిలేదా ఉండేవాడు వారికి.

మబ్బులు దట్టంగా చేరాయి! మెరుపులు మెరుస్తున్నాయి! చలిగాలి 'రయ్యు'మంటూ వీస్తుంది! రెండుమెడుపులు తిని పడికున్న ఆ వృద్ధుడు ఎక్కడయినా తలదాచుకోవాలను కున్నాడు దగరగా ఉందిరాజయ్యగారి మేడ!

వర్షపు చినుకులు ప్రారంభమయ్యాయి! చిలికి చిలికి ఏడే చినుకులు పెద్ద వాన గా ప్రారంభమయ్యాయి. కర్ర ఆధారంతో ఆ భయంత ముందుకు చేం

"ఎవరుబాబూ! కాస్త తలుపు తీయండి!" అన్నాడు. చిన్న కుమార్తెతో ముచ్చటలాడు కుటూ ఆకుర్చీలో కూర్చున్న రాజయ్య "ఎవరుసీవు?" అన్నాడు.

"అడుక్కుతినేవాడని చలిగాలివణుకుతుంది. ఈ రాత్రికి యిక్కడ తలదాచు కుంటాను" అన్నాడు.

రాజయ్యకు మండిపోయి ది!!

"దేవాలయానికి పో, ఎంత వస్తు ఆడ్డంగా బలవకపోతే తలుపు తీయమని నిర్భయంగా అడుగుతావు!" అని కోపంగా విసిరికొట్టాడు!

"దిక్కులేని వారికి దేవుడేదిక్కు!" అన్న విషయం అ యనకు గట్టిగా తెలుసు! అందుకే దేవునిగుడికి పొమ్మన్నాడు

లాభలేదని తలచిన ఆ వృద్ధుడు ముం దుకు సాగాడు. చింతచెట్టు నీడలో కాలు జారింది.

బాగా విపరీతమయ్యింది.

అతను లేవలేకపోయాడు.

తెల్లవార్లా కురిసినవానకు మబ్బు వెలి సింది.

సూర్యుడు ఉదయించాడు.

చింతచెట్టు ఆ నిర్భాగ్యుని దరిద్రతకన్నీటి బిందువులు రాల్చింది. అతను చనిపోయాడని అందరికీ తెలిసి గుమిగూశాడు.

ఆ తమందిరోను రాజయ్యగారిచిన్నమ్మాయి "రాశే... మాయి టికా ద్రేయా - మానాన్న పొమ్మన్నాడు అనేసిం.

ఆ విషయం నాయిం - ఇ కా పిల్లలుఅంతా చిన్నాలు. పెద్దలు ప్రత్యేకించి శ్రద్ధపెట్టాలి!

కానీ రాజయ్యను నిర్భయుడని ఎవ్వరూ అనలేరు. అందరికీ తెలిసింది, అతని దాపురా రాజయ్యకు ప్రమేయమున్నదని! కానీ ఎవరికీ తెలియనట్లు ప్రవర్తించాడు.

ఆ వూరి పెద్దలకు అయన్ను గురించిచెప్పు కొనే నాధానమేలేదు!

కానీ భయమంటే పూర్తిగా తెలియని అమాయక! చేతి హృదయాలు మాత్రం తమకు తెలిసిన 'భయం' గురించి ఈ విధం గా చర్చ ముగించారు!

"రాచ్చుడికి భయమేసిందిగానీ రాజయ్యకు మాత్రం భయమెయ్యదు దెయ్య మంటే!" అన్నాడు కోటిగాడు.

"నిజమే బాబోయ్! అయన్ను చూస్తే దెయ్యానికి భయ్యం!" అన్నాడు అంకడు.

పకలాన నవ్వింది నాగులు!!

"నిజమే... అ య న దెయ్యమల్లే ఉంటాడు!" అన్నాడు కోటిగాడి తమ్ముడు!

పిలుపు

రష్యన్ మూలం: యూకినీ యువటుషె కో
అనువాదం: శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్

"ఎవరది"
"నేను, వార్తల్యాన్ని,
నీకోసమే వచ్చాను"
"తర్వాత రా!
నా కిప్పుడు తీరికలేదు.
చాలా పనులున్నాయి."
"సర్లే!
''కాని జ్ఞాపకం ఉంచుకో
నీకోసం నేను ఈ తలుపుదగ్గరే
వేచివుంటాను."

తర్వాత —
నే నదీ ఇదీ వ్రాశాను
వారికి వీరికి ఫోన్ చేశాను.
ఉదికించిన కోడిగ్రుడ్డు
తిన్నాను.

అప్పుడు వెళ్లి తలుపు తీసి చూశాను
అక్కడెవ్వరూ లేరు.
బహుశా నా స్నేహితులు
నన్ను వేళాకోళంచేస్తున్నారేమో!
కాదేమో —
ఆ వచ్చినతని పేరు నేను సరిగా
విన్నించుకోలేదేమో!
నన్ను పిల్చింది వార్తల్యం కాదు —
పరిపక్వత —
అది నాకోసం వేచివుండలేక
నిటూరుస్తూ
వెళ్లిపోయింది!

స్వీకారం

టింబర్ సమాచార్
(రిపబ్లిక్ సంచిక)
వెల: 50 పైసలు
సంపాదకులు: శ్రీ దిగవల్లి శేషగిరిరావు
ప్రతులకు: టింబర్ సమాచార్, విజయవాడ 2

తొలికోడి
(రిపబ్లిక్‌దిన సంచిక) ప్రతులకు:
తొలికోడి - ఏలూరు.

వైద్య విజ్ఞానం:

భవిష్యత్తులో అకాల మరణాలుంవవు

సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన ప్రయోగాత్మక ప్రాణాయామ పరిశోధక సంస్థ లేనిన్‌గ్రాడ్‌లో వి. తబక్ అనే వైద్యుడు, హృద్రోగంతో బాధపడే ఒక రోగిని పరీక్షించడానికి వెళ్ళాడు. ఆయన సమక్షంలోనే ఆరోగి ఊపిరి నిలిచి పోయింది. గుండె ఆగిపోయింది క్లినికల్‌గా ఆరోగి మరణించాడని డాక్టరు నిర్ణయించాడు. కాని తదుపరి ఆరోగిని తిరిగి బ్రతికించాడు.

ఈ క్లినికల్ మరణం అనేది 5-8 నిమిషాలపాటు వుంటుంది. ఆ దశలో గుండె ఆపోయినా శరీరం ఇంకా బ్రతికే వుంటుంది. అంటే, పైకి కనబడకపోయినా శరీరంలో జరిగే క్రమవిధానాలు కొన సా గు తూ నే వుంటాయి.

అలాంటి పరిస్థితులలో ప్రాచీన గ్రీకు దేశస్తులు రోగికి చురకలు పెడ్తేవారు. శరీరంలోనికి కొంత రక్తాన్నికూడా తీసేవారు. కాని, సామాన్యంగా ఆ పద్ధతులేవీ ప్రయోజన కరంగా వుండేవికావు. అయినప్పటికీ అలాంటి రోగినితిరిగి బ్రతికించడానికి ఇతర పద్ధతులు కూడావున్నాయి. ఆదేమిటంటే, గుండెను మర్దనచేయడం కృత్రిమ పద్ధతుల ద్వారా నోటిలోనూ, ముక్కులోనూ గాలి పీల్చేటట్లు చేయడం. ఈవాడు రోగి క్లినికల్ మరణం నుంచి తిరిగి బ్రతికించడానికి అనే ముఖ్యమైనపద్ధతులుఅవుతున్నాయి. అవద్ధతుల వల్ల గుండెకాయ గాని, పూపిరితిత్తులు గాని పూర్తిగా తిరిగి మామూలుగా పనిచేయవు. కాని, శరీరానికి కనిన రక్త ప్రసారం వుంటుంది. దానిమూలంగా శరీర ధాతువులకు ప్రాణవాయువు సప్లయి అవుతుంది. దీని పరిణామం క్లినికల్ మరణాన్ని 40-60 నిమిషాల వరకూ పొడిగించవచ్చు. ఆ కాలంలో చికిత్సకోసం రోగిని ఆస్పత్రికి చేర్చవచ్చు.

శరీరాన్ని చల్ల బరచడం

క్లినికల్ మరణ దశను పొడిగించడానికి ఉపయోగించే మరో పద్ధతి మత్తు నిద్రకలిగిం డంతోపాటు శరీరాన్ని చల్లబర్చడం.

క్లినికల్ మరణం చెందిన ప్రాణులను తిరిగి బ్రతికించడంలో శరీరాలను చల్లబర్చడం లేక తక్కువ ఉష్ణోగ్రతను ఉపయోగించడమనే సమస్యపై ఇటీవల మాస్కోలో అంతర్జాతీయ వైద్యగోష్ఠి ఒకటి జరిగింది. దానిలో సోవియట్ యూనియన్, ఫ్రాన్సు, స్వీడన్, హంగ్రీ, యుగోస్లావియా మొదలైనదేశాలనుండి వచ్చిన యువవైద్యులు పాల్గొన్నారు.

వారి సమక్షంలో ఒక ప్రయోగంచేసి చూపబడింది. 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో రెండు గంటలసేపు క్లినికల్ మరణావస్థలో వున్న ఒక కుక్కను బ్రతికించబడింది. ఈ ప్రయోగానికి ముందు ఆ కుక్కకు మత్తునిద్రను కలిగించే పెంటోబార్బిటల్ సోడియం ఇవ్వబడింది. దాని మెదడు నిద్రావస్థలో వుంది. గుండెకాయ తాలూకు కండరాలు, శరీరంలోని ఇతర అవయవాల తాలూకు ధాతువులు జీవించే వున్నాయి. అలా జీవించడానికి వాటికి శక్తి ఎక్కడినుండి వచ్చిందీ? ఆ శక్తి వుండటానికి ప్రాణవాయువు కావాలి కదా? ఆ కుక్క శరీరంలో అవ్వడు ప్రాణవాయువులేదే? దానికి వైద్యులిచ్చి సమాధానం ఇది. శరీరంలో గ్లయికోజెన్ అనేపింది సదార్థం వుంటుంది. అది కొత ప్రాణవాయువును విడుదలచేస్తుంది అ ప్రాణవాయువు శరీరాన్ని 5-8 నిమిషాలసేపు బ్రతికించి వుంచుతుంది. ఈ పద్ధతిని మరికొంతసేపు పొడిగించితే ఆ శరీరానికి తిరిగి ప్రాణంవచ్చేటట్లు చేయటానికి వీలవుతుంది.

శరీరాన్నిచల్లబర్చడ వల్లశరీరంలోనిప్రాణ స్పందించిపోతుంది. అస్థితిలో శరీరావయవాలు పనిచేయడానికి చాలా తక్కువ శక్తి సరిపోతుంది.

ఈ సందర్భంలో బ్రిటిష్ జాతీయ వైద్య పరిశోధక సంస్థలో పనిచేసే ఆచార్యహార్ట్స్ ఆచార్యస్మిత్ అనేవారు చేసిన ప్రయోగం అత్యద్భుతమంగా వుంది. వారు శరీరధాతువుల తాలూకు జీవకణాలను 79 నుండి 189 డిగ్రీల వరకూ చల్లబర్చి వాటికి తిరిగి ప్రాణం తెస్తిం దారు. అలాగే ఫ్రెంచి దేశస్తుడైన ఆచార్య లూయీరీ, ఒక కోడిపిల్ల పిండులోని గుండె కాయను 180 డిగ్రీలకు చల్లబర్చి తిరిగి బ్రతికించాడు. సోవియట్ శాస్త్రజ్ఞుడైన ఎల్. లోజి. ఎల్. జిరోవిచ్ లోజిన్‌స్కీ ఎలుకల మీద ఎలాంటి ప్రయోగాన్నో చేశాడు. యుగోస్లావ్ శాస్త్రజ్ఞుడు అ-జాన్, ఉడతలను, ఎలుకలను దాదాపు 7 గంటలసేపు క్లినికల్ మరణావస్థలో వుండేటట్లు చేయగలిగాడు. అ యి న ప్ప టి కీ ఉన్నత స్థాయికి చెందిన మానవ శరీరాల్లాంటి వాటిని చల్లబర్చి వుండడం ఎక్కువ కష్టమైన పని అవుతుంది. ఎందుచేతనంటే దానికి వాటి ప్రతిపటన ఎక్కువగా వుంటుంది. ఆ ప్రతిపటనలో అవి త్వరగా అలసిపోతాయి. ఈ పరిస్థితి సంభవించకుండా చేయడం కోసం మత్తు ఇవ్వడమనే పద్ధతి అవలంబించవలసి వుంది. ఉష్ణోగ్రత త్వరగానూ, క్రమంగానూ తగ్గించవలసివుంటుంది.

పైనచెప్పిన కుక్క యీ క్లినికల్ మరణ దశలో వుండగా కృత్రిమ సాధనాలద్వారా దాని రక్తనాళాలలోనికి వేడిన క్షార్ని పంపుచేశారు. క్రమంగా ఒక గంట తరువాత దానిగుండె పనిచేయడం ఆరంభించింది. అది పూపిరి పీల్చ సాగింది. తరువాత కళ్ళు తెరిచింది.

పోయిన ప్రాణాన్ని తిరిగి రప్పించడానికి రకరకాల ఓషధులు కూడా ఉపయోగింద బడుతున్నాయి. మాస్కో గోష్ఠిలో పాల్గొన్న ప్రెంచి శాస్త్రజ్ఞుడు ఆచార్య హెన్రీంబోరీ, రక్తంతోపాటు ప్రత్యేకంగా తయారు చేసిన ఒక మందును కూడా క్లినికల్ మరణదశలో నున్న జంతువు మెదడులోకి పంపించారు. 20-25 నిమిషాల్లో మెదడు మామూలుగా పని చేయ నారంభించింది.

మరణించిన శరీరాలకు తిరిగి ప్రాణం పోయడమనేది వైద్య శాస్త్రంలో చాలా క్లిష్టమైన సమస్య అందులో ఎజయం సాధించిన వైద్యుడికి నోబెల్ బహుమతి చికిత్సలు చేసి రోగులను బ్రతికిం చంటికి కీర్తిలభిస్తుంది.

ప్రస్తుతం వైద్య శాస్త్రానికున్న స్థాయి దగ్గరపోయిన రోగిని తిరిగి బ్రతికించలేకుండా వున్న కారణంగా సంభవించే మరణాలు చాలా వున్నాయి.

నేను పనిచేసే లేబరేటరీ కార్యకలాపాలను ఇటీవలనే ఒక దలన చిత్రంగా తీశారు. అందులో చివరి మట్టం ఒక చిన్నపిల్ల తన తాతగారి దగ్గర కూర్చుని హోమ్ వర్కు చేసుకుంటున్న దృశ్యం. తాను జబ్బు పడ్డానని క్లినికల్‌మరణం ను చి తిరిగి బ్రతికి వచ్చానని సహజంగా ఆ పిల్ల పూర్తిగా మర్చి పో యి వుంటుంది. ఆ పిల్లను చూస్తేనాకు, మృత్యువు కంటే ప్రాణమే శక్తిమంతమైనదని అనిపిం చింది. భవిష్యత్తులో అకాల మరణాలుండవు.

జలుబుకు టీకాలు

ఒక శాస్త్రవేత్త ముక్కులో కొన్నిక్రిములు కనిపించినయి వాటిని జాగ్రత్తగా బయటికి తీసి ఒక చిన్న సీసాలో బంధించి, సీసాపై ఆ శాస్త్రవేత్త పేరు - హెచ్. జి. పి. అనే పొడిఅక్షరాలువ్రాసి శీతలయంత్రంలో భద్రంచేసి ఇటీవలనే బయటికి తీసి జలుబుకు టీకా మందును తయారు చేశారు. ఆ టీకాలను కొంత మందికి పేశారు. ఒకవేళ ఆ టీకాలతో వారి జలుబు తగ్గకపోతే 'ఇంటర్ ఫెరాన్' అనే కొత్తమందుతో చికిత్స చేస్తారు.

జలుబువ్యాధి నివారణకు ఉపయోగపడే టీకామందును కనిపెట్టడం అనేది ఒక్కరోజులో జరిగిన పనికాదు. జలుబును కలుగజేసే క్రిములను మొదట కనిపెట్టాలి. విడదియ్యాలి. శోధన నాళికలో పెంచాలి వాటిని. ఈ వ్యాధి గురించి 14 సంవత్సరాలు పరిశోధనలు జరిగిం దనది బ్రిటన్‌లోని వైద్యపరిశోధన మండలి. చాలా సంవత్సరాలు విసలమైనచో పరిశోధనలు. చివరికి "ఇంటర్ ఫెరాన్" మందును కనిపెట్ట కలిగినారు.

"ఇంటర్ ఫెరాన్" అనేది మానవ శరీరంలోని గ్రంథులతో తయారయ్యే పదార్థం క్రిములన్నింటిలోనూదిన్న క్రిమిని ఇనిపంపుతుందని కనిపెట్టినారు. అంటే దీనిని బాగా అభివృద్ధి చేయగలిగితే జబ్బులను నయం చేయడానికి మాత్రమేకాక మహాని, తడవరవంటి వ్యాధుల నివారణకు కూడా ఇది పనికి వస్తుందన్న మాట. ఇంకా చాలా పరిశోధనలు జరగవలసి ఉన్నవి.

— నికోలస్ రాయడ్

కుహనా ధర్మప్రబోధకులు ఎంత గగ్గోలు పెట్టినా పాతవ్యవస్థకు ప్రాణంపోయలేరు

సాహితీరంగంలో ప్రతీపశక్తుల ధోరణి ఖండన

[గత సంచిక తరువాయి]

మహానవశరీర నిర్మాణవర్ధనలో తర్క హరి ధూర్జటి యిత్యాదికవుల్ని తలదన్నాడు. ఈ మహామానవతా రచయితలు. అంచేత యిలాంటి మానవకోశాన్ని ఏం చేయమంటారో చూడండి!

"నను డీ భూమికి రాజను
వీచుని నిలబెటి నదుకు
నరజన్మం గొప్పదనే
వీచుటికిని ఉరివేసెదన్"
(యజ్ఞదివంది)

మానవలోకం మృగాల మయమనీ, మనిషి మల మూత్ర శ్లేష్మాలను మోస్తూ తిరిగే దున్నపోతనీ, మానవజన్మను అత్యంత నిష్ఠురంగా, హేయంగా పరిణమించి మానవతను అవమాన పరిచే, కళంక పరిచే వీరు హైందవ మానవతావాది అంటూ కావ్యానికి ముంగా శాసనం రాసిన అనాచారులు విరవిమానంగా అన్నారు. అంటే నీరి నిముంటుపు ప్రకారం మానవతకిమానవునికి అర్థమేమిటో? ఈ రచయిత తాని మానవ లోకంలో వుండలేనని, నర రక్త మాంసాలను పేసంచే కాని బార్స్ (మానవ మృగాలు) లోకి వెళ్ళిపోతానని గూడా సిగ్గు విడిచి చెప్పుకొన్నాడు.

"నన్నీ వ్యాధు నమూహాన నరుమన
నిలిపినేనం!
నా కొద్దీ పైశాచిక నరజన్మం -
నరనామం—"
(యజ్ఞదివంది - పేజీ 90)

మనుషుల్ని నరకడానికీ, మానవ రక్తం తాగడానికీ సిద్ధంగా వున్న ఇలాంటి వాళ్ళను నిర్బంధమనుత్రతికీ వంపి తద్వారా మిగతాప్రజల జీవితభద్రతకు తగు కట్టుబాట్లు ఏర్పరచాలి చేయాలి. అలా గానివాడు ఈ మతి చెలించిన వాళ్ళలో నుండే ఏ గాడ్సో, శిన్నెడీని హత్య చేసిన అస్వాల్డో, లింకన్ని బూచిచేసిన జాన్ బూత్ లాటి ఘాతకుడు, అంతర్జాతీయ నేరస్తులు, పుట్టి, జాతికిమచ్చి మరో హిరణ్యకశ్యపుణ్ని కలిగి న వాడు.

వివేకానందుడు, నెహ్రూలాంటివారు, రాధాకృష్ణన్, యిత్యాదులు ప్రాచ్య పాశ్చాత్య దేశాల్లోని మహా వ్యక్తులూ ప్రవక్తలూ యుగయుగాలనుండి కన్న ఎనిదికల - వనుదైక ప్రభుత్వం, పరిశోధించిన విశ్వమానవ సౌభ్రాతృత్వం, ఈ హిందవ మానవతావాది ప్రకారం "కల్లబొల్లి నాటకం". కుట్ర నవ్వుబూటకం", మోసం, దుందనం! వీరంతా వంచకులు, ప్రజాద్రోహులు, నీగులేని దోపిడీలు, "సర్వేజనా సుఖినోభవంతు" అని పలకడానికి - అదిజరుగుటగూడా - యీ మోసకారుల జాబితాలో కి వస్తారేమో చదివి చూడండి ఈ పిచ్చి కూతలు!

"వసుదైక ప్రభుత్వ
విశ్వమానవత్వ సోదరత్వ
మను వినాదములతో
భువిమనలే యీ వందకాళ్ళ
పరపీడన జీవికగా బ్రతికే
క్షుద్రమృగంబులు
నీగులేని యీ ద్రోహుల
పాధించే దేమున్నది?"
(యజ్ఞదివంది - పేజీ 88)

శాంతియత సహజీవనాన్ని ప్రచారం చేసిన మానవతావాది, శాంతిదూత శ్రీ నెహ్రూగారి యీ మానవతావ్యేషి ఏమంటున్నారో చూడండి- "శక్తిహీనుడై శాంతికి రీతుగు స్వరక్షణంబుకు కొరకు దాల్చెగదు"

అంతేగాదు - తాను యుద్ధోన్మాదినని వీరు దాహంతో నగర్వంగా చెప్పుకొన్నాడు!

"యుద్ధోన్మాదిని నేను
మహాయుద్ధోన్మాదిని!!
పమరం కొంబకే బ్రతుకును
పాగించేవాడను."(యుద్ధోన్మాదం- పేజీ75)

ఈ యుద్ధోన్మాదుల అత్యంత విశిష్టలక్షణం ప్రజాస్వామ్యాన్ని ఏరు నిలువుల రోతుగ భావించడం. ఆ విధంగా ప్రాచీన కాలంలోని గణతంత్ర ప్రజాతంత్రాలను వీరి ఆదర్శ పుడుపుల్లో వారైన కౌటిల్యుడు అంతంచేసి పుణ్యంగట్టుకొన్నాడు. అర్థశాస్త్రంలో హిట్లరూ, ఇటలీలో ముసోలినీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాడెగట్టి ఫాసిస్టు నియంతృత్వానికి రహదారి వరవరిచేశారు! వారి అడుగు జాడల్లోనే తామూ ప్రయాణిస్తామని రచయిత స్వయంగానే చెప్పుకొన్నారు.

"ప్రజాస్వామ్యయుగ సర్వనాసం-
రాజరికానికి నాందీ గీతం!" (అవధి పేజీ 91)

అంటే, కాలగర్భంలో కూరుకపోయిన పైదికవ్యవస్థ "అదృష్టవశాత్తు" పునరుజ్జీవం పొందితే, బూజుపట్టిన మాజీరాజులూ, వారి మోకీతి గంజినీళ్ళుత్రాగే తెక్కలతనదాసులూ యిత్యాది బందిపోటుదొంగలంతా తిరిగి సమాజంలోకి రావాలని రచయిత పగటి కలలు గంటున్నారా!

ధర్మ శబ్ద నిర్వచనం

"ధార్మిక జనతా నిదన
ధరణి నిదీచుటకై
అసురినంతము చేసే
హాలాహల వాయువుకై" -
(అవతరణిక - పేజీ 7)

రచయిత: ఈ కావ్యాన్ని రాశామని చెప్పుకొన్నాడు. "ధర్మవర్తనులైన పురోహితవర్గం జీవితం సంకట ప్రాయంగావడంతో" (అవతరణిక-పేజీ10 ఆధ్యాత్మిక కళలన్నీనశించాయట. కడుపునిండా నడుపుపుత్తి చేసుకొనే మానవ మృగంబోగంధిగూడా. ఈ ఆధ్యాత్మిక కళలలో అంతర్భాగమో కాదో రచయిత నిర్వచించారు "కామం కక్కుర్తి మదిరా మాంసి" తప్ప నేడు దేశంలో ఎలాటి అభివృద్ధి జరగటం లేదట! అంచేత ధర్మవర్తనులైన పురోహిత వర్గప్రయోజనాల సంరక్షణార్థమూ, ధర్మ విరుద్ధంగా ప్రవర్తించే "సామ్యవాద రాక్షస బందింపబడి పుడేవాడు.

వాడు ఉత్పత్తి చేసిన దానిలో ఎంతెంత వాటా యితరుల కివ్వాలో కూడా విధి వడి, అమలు జరుపబడేది. అలా అమలు జరిపేది ప్రభుత్వం. ధర్మం అనేది ఇందుకు సాధనం! పరిపాలనా కేంద్రాల్లోనూ, గ్రామాల్లోనూ యీ ఎదుత్పత్తిని పాలక గ్రూపులకి చెందిన బ్రాహ్మణులు, క్షత్రియులు నడిపేవారు.

ఈ సంబంధాలు వివిధ అతర్జులమీద, పరాధీనతమీద ఆధారపడి వుండేవి. అలా వున్నప్పుడే యితరులు ఉత్పత్తి చేయగలిగే వారు, జీవించగలిగేవారు. అలా కట్టుబడి వుండకపోతే, శిక్షలు విధింపబడేవి. గ్రామ పంచాయితీకోగల ఈ ప్రత్యేక లక్షణాలు స్పష్టంగా భూస్వామ్య సంబంధాలను తెలియజేస్తాయి.

ఈ గ్రామ పంచాయితీలకు పునాది వంశపారంపర్యమైన ఒక రకపు అర్థదానివివానం. అందులో, అస్పృశ్యులు పాలక వర్గాలకు ఈ విధం చేసే అతి నిష్కృష్టమైన అర్థదానివలు. రాజ్యపాలనలోకూడా, యీ సంబంధాలే అమల్లో వు డేవి. ఉత్పత్తిలో పాల్గొన వి, బ్రాహ్మణ, క్షత్రియ పాలక కులాల చేతుల్లో, ప్రభుత్వం వుండేవి. రెవెన్యూ అధికారులైన కాయస్థ కులస్తులు (తెలుగుదేశంలో కరణాలు) కూడా యిందులో భాగస్వాములే."(మార్క్సిస్టు లెనినిస్టు మూలసూత్రాలు - దార్శనిక భౌతికవాదం - అనువాదం - శ్రీ కంటుపాటి సత్యనారాయణ - పేజీలు 192 - 194.)

ప్రాచీన హైందవ సాంఘిక వ్యవస్థ

వర్ణవ్యవస్థ, కర్మ సిద్ధాంతం, పునర్జన్మ, విధివాద యిత్యాది తాత్విక మూలసూత్రాలపై ప్రాచీన వైదిక సాంఘిక వ్యవస్థ, ఆధారపడింది. వైదికధర్మం ప్రతిపాదించిన ప్రధాన సిద్ధాంతం కనుగుణంగానే మహాసర్వరచయిత మానవ జీవితాన్ని వొక లక్ష్యంగా పోర్చి "మరణ స్వస్తి శ్రీగా మరోజన్మ పల్కుతకి"గా పరిగణించాడు.

అనాడు తుపులూ పురోహితులూ అధికంగా పురోహితవర్గం దొర్చినవాడుగాబట్టి ప్రాచీన హైందవసంస్కృతిపురోహితవర్గం ప్రతిపాదిం చిన ధోరణంచేయగా పాలకవర్గం పాలుపోనిపెంచిం దనేనత్యాన్ని, వేదకాలం నుండి మధ్యయుగాల చివరివరకూ నడిచిన నేల సంవత్సరాల భారత దేశ చరిత్ర నొక్కిన వక్రాణించుకోంది. ఎన్నుకైనా క్రీస్తు తరగతుల నుండి ఎవరైనా స్వయం ప్రతిభతో రాణించుకు వొచ్చే అవకాశం వున్నదని పాలకవర్గాలు పనికట్టిన మభ క్షణం వారిని దారుణ దౌర్జన్య కాండతో అంతం జేయడ గానీ. అణచివేయడంగానీ జరిగేది, రామాయణంలోని శంబుక వధ ధారణంలోని ఏకలవ్య నివృత్తాంతం బ్రాహ్మణ క్షత్రియ పాలక వర్గాలు, తమ